**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేది: 02.08.2026** **సమయం: 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపటి నుండి ఒడిశాలో మూడు రోజులపాటు పర్యటిస్తారు.

2. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

3. డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎబోలా వ్యాధి వ్యాప్తి ఇంకా అదుపులోకి రాలేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరించింది.

4. కర్ణాటక, కేరళ, మాహే, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఈ రోజు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలుపుతూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

.........................................................

**DAY PRESIDENT - ODISHA VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపటి నుండి ఒడిశాలో మూడు రోజులపాటు పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి కటక్, భువనేశ్వర్, బ్రహ్మపూర్ గంజామ్ జిల్లాలోని తప్తపానిలో జరిగే పలు విద్యా, సాంస్కృతిక అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పర్యటన మొదటి రోజున కటక్‌లో జగద్గురు కృపాలు విశ్వవిద్యాలయాన్ని రాష్ట్రపతి ప్రారంభిస్తారు. మంగళవారం ఆమె దక్షిణ ఒడిశాకు వెళ్లి, తప్తపాని సమీపంలోని మా కాంధునీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తర్వాత ఇతర అధికారిక కార్యక్రమాలకు హాజరవుతారు. ఈ పర్యటన కోసం విస్తృతమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. రాష్ట్రపతి

కార్యక్రమాలు సజావుగా సాగేందుకు భువనేశ్వర్, కటక్‌లలో సుమారు 40 ప్లాటూన్ల పోలీసులను మోహరించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, నిఘా ఇతర భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు.

.....NSD

**REV.PM-NASHA MUKT BHARAT**

వికసిత్ భారత్ దిశగా ముందుకు సాగుతున్న ప్రస్తుత తరుణంలో దేశ యువత శారీరకంగా దృఢంగా, మానసికంగా బలంగా, ఆత్మవిశ్వాసంతో ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూఢిల్లీలో ఈ రోజు నిర్వహించిన 'నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్' ప్రారంభ కార్యక్రమంలో వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. యువత - మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని మోదీ పిలుపునిచ్చారు.

మాదకద్రవ్యాల వ్యసనం - వ్యక్తులను వారి లక్ష్యాల నుంచి దారి మళ్లించి, కలలను సాకారం చేసుకునే అవకాశాలను దూరం చేస్తుందని ప్రధాని పేర్కొన్నారు. ఈ వ్యసనం కుటుంబాలను మాత్రమే కాకుండా దేశ శక్తినీ బలహీనపరుస్తుందని అన్నారు. యువతను ఈ సామాజిక ముప్పు నుంచి కాపాడాల్సిన అవసరం ఉందని, వ్యసనం వల్ల కలిగే తీవ్రమైన పరిణామాలను ప్రతి యువకుడు అర్థం చేసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాల అలవాటు చివరికి విద్యా, ఉద్యోగ అవకాశాలను దెబ్బతీసి, కుటుంబ జీవితాన్ని అస్తవ్యస్తం చేసి, వ్యక్తుల భవిష్యత్తును నాశనం చేస్తుందని మోదీ హెచ్చరించారు.

**BYTE-NARENDRA MODI**

దేశవ్యాప్తంగా 28 వేల ప్రాంతాల నుంచి నిర్వహించిన ఈ కార్యక్రమంలో కోటి మందికిపైగా యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రులు, మై భారత్, జాతీయ సేవా పథకం, స్వచ్ఛంద సేవకులు, అలాగే పాఠశాలలు, కళాశాలలు,

విశ్వవిద్యాలయాలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

.....NSD

**REV. SUNDAYS ON CYCLE**

న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నేడు ' సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమం 84వ ఎడిషన్ నిర్వహించారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమానికి మద్దతుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఫిట్‌నెస్ అభిమానులు, సైక్లిస్టులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

.....NSD

**GI AND BEYOND SUMMIT**

భారతదేశానికి జియోగ్రాఫికల్ ఇండికేషన్ -జీఐ ట్యాగ్ పొందిన చేతి మగ్గం, హస్తకళల ఉత్పత్తులను ప్రదర్శించేందుకు - కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ వచ్చే బుధవారం న్యూఢిల్లీలో "జీఐ అండ్ బియాండ్–2.0" సదస్సును నిర్వహించనుంది. జీఐ ట్యాగ్ ఉత్పత్తులను ప్రోత్సహించడం, దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో వాటి స్థాయిని మరింత బలోపేతం చేయడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యం. కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గెరిటా ఈ సదస్సును ప్రారంభింస్తారు. సుమారు పది దేశాల నుంచి విదేశీ కొనుగోలుదారులు, దేశవ్యాప్తంగా ఉన్న ఎగుమతిదారులు, బహుళజాతి సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వందకు పైగా జీఐ నమోదిత చేతి మగ్గం, హస్తకళల ఉత్పత్తులను ఈ సందర్భంగా ప్రదర్శిస్తారు.

.....NSD

**SBI**

పశ్చిమాసియా సంక్షోభం కారణంగా ప్రపంచ ఆర్థిక పరిస్థితులు అనిశ్చితంగా ఉన్నప్పటికీ, భారత దేశీయ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దాదాపు 7 శాతం

వృద్ధి చెందే అవకాశం ఉందని ఎస్ బీ ఐ రీసెర్చ్ తెలిపింది. మెరుగైన ఆర్థిక సూచీలు, పారిశ్రామిక కార్యకలాపాల్లో వృద్ధి, ఎగుమతుల పునరుద్ధరణ వంటి అంశాలు ఈ వృద్ధికి తోడ్పడుతున్నాయని పేర్కొంది.

నిన్న విడుదల చేసిన ఎస్‌బీఐ రీసెర్చ్ ప్రీ–మానిటరీ పాలసీ కమిటీ -ఎంపీసీ నివేదికలో, ఈ వృద్ధి అంచనా గతంలో అంచనా వేసిన దానికంటే మెరుగ్గా ఉందని తెలిపింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల కారణంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గతంలో వృద్ధి అంచనాలను తగ్గించినప్పటికీ, ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన సూచనలు కనిపిస్తున్నాయని నివేదిక పేర్కొంది. ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో అధిక ఫ్రీక్వెన్సీ ఆర్థిక సూచీలు విస్తృత స్థాయిలో పుంజుకోవడం వల్ల వృద్ధి అవకాశాలు మెరుగుపడ్డాయని ఎస్‌బీఐ రీసెర్చ్ తెలిపింది.

.....NSD

**COAL PRODUCTION**

భారతదేశ బొగ్గు ఉత్పత్తి ఈ ఏడాది జూలైలో 7.51 శాతం వృద్ధిని నమోదు చేసింది. తాత్కాలిక గణాంకాల ప్రకారం, ఈ ఏడాది జూలైలో దేశవ్యాప్తంగా మొత్తం బొగ్గు ఉత్పత్తి 69.75 మిలియన్ టన్నులకు చేరుకుంది. గత నెలలో బొగ్గు రవాణా కూడా వార్షిక ప్రాతిపదికన 17.34 శాతం వృద్ధిని నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

.....NSD

**NCC CYCLOTHON**

మన దేశానికి స్వాతంత్ర్యం లభించి 79 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా జాతీయ కేడెట్ దళం – ఎన్‌సీసీ ఈ రోజు న్యూఢిల్లీలో సైక్లోథాన్–2026ను నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి మాన్సుఖ్ మాండవీయ ప్రారంభించగా, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ - జెండా ఊపి సైక్లోథాన్‌ను ప్రారంభించారు.

.....NSD

**EVE VP-PINGALI VENKAYYA**

భారత జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర్య సమరయోధుడు పింగళి వెంకయ్య జయంతి సందర్భంగా ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు ఆయనకు ఘన నివాళులు అర్పించారు. సామాజిక మాధ్యమం ద్వారా చేసిన పోస్ట్‌లో ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, పింగళి వెంకయ్య ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, నిజమైన గాంధేయవాది అని పేర్కొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, దేశానికి త్రివర్ణ పతాకాన్ని అందించడంలో పింగళి వెంకయ్య అందించిన అమూల్యమైన సేవలను దేశం ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటుందని అన్నారు.

.....NSD

**WHO EBOLA-OUTBREAK**

ప్రపంచ ఆరోగ్య సంస్థ – డబ్ల్యూహెచ్ఓ, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఎబోలా వ్యాప్తి ఇంకా అదుపులోకి రాలేదని హెచ్చరించింది. కాంగోలో ఎబోలా కేసులు పెరుగుతున్నాయని, వ్యాప్తి చెందుతున్న ప్రాంతాలు విస్తరిస్తున్నాయని, పొరుగు దేశాలకు సరిహద్దులు దాటి వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదం పెరుగుతోందని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది. ఇది ఇప్పటివరకు ఆ దేశంలోనే అతిపెద్ద ఎబోలా వ్యాప్తిగా నమోదైందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. గురువారం నాటికి 3 వేల 605 నిర్ధారిత కేసులు, 1,587 మరణాలు నమోదయ్యాయి. మరణాల రేటు 44 శాతంగా ఉంది. భద్రతా సమస్యలు, ప్రజల వలసలు, రాకపోకలు ఎబోలా నియంత్రణ చర్యలకు ఆటంకంగా మారుతున్నాయని, దీని వల్ల వ్యాధి మరింత వ్యాప్తి చెందే ప్రమాదం పెరుగుతోందని డబ్ల్యూహెచ్ఓ తెలిపింది.

.....NSD

**DAY IMD WEATHER**

కర్ణాటక, కేరళ, మాహే, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఈ రోజు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలుపుతూ భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అదేవిధంగా హర్యానా, చండీగఢ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, కొంకణ్, గోవాతో పాటు ఈశాన్య రాష్ట్రాల్లో రేపటి వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ వెల్లడించింది.

రాబోయే రెండు రోజుల పాటు జమ్మూ-కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఒడిశా, తెలంగాణ, విదర్భ, అండమాన్-నికోబార్ దీవుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ పేర్కొంది.

.....NSD

**INDONESIA-FERRY MISHAP**

ఇండోనేషియాలోని మదురా ద్వీపం సమీపంలో సముద్రంలో ప్రయాణిస్తున్న ఓ ఫెర్రీ నౌకలో ఈరోజు అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోగా, మరో 41 మంది గల్లంతయ్యారు. ఈ ఫెర్రీలో ప్రయాణికులు, సిబ్బంది కలిపి మొత్తం 271 మంది ఉన్నారు. ఇప్పటివరకు 225 మందిని రక్షించినట్లు ఇండోనేషియా సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ వెల్లడించింది.

.....NSD

**MK DP-I 02.08.2026**

**NCC CYCLOTHON**

The National Cadet Corps (NCC) organised Cyclothon 2026 today in New Delhi to commemorate seventy-nine years of India's Independence. The Cyclothon was flagged off by the Union Minister of Youth Affairs and Sports, Mansukh Mandaviya, in the presence of the Minister of State for Defence, Sanjay Seth.

The event commenced from Major Dhyan Chand National Stadium and concluded at the same venue after covering the designated route through prominent landmarks of the National Capital. The event was organised under the theme of Clean India, Green India, Fit India. The initiative aimed to inspire the youth to embrace fitness, environmental responsibility, and sustainable living while reinforcing the core values of patriotism, discipline, unity, and national service that form the foundation of the NCC.

The Ministry of Defence said that the the Cyclothon reaffirmed NCC's commitment to national missions such as TB Mukt Bharat, Swachh Bharat, Ek Ped Maa Ke Naam, and Har Ghar Tiranga.

**<><>SAMARTH/BHANU/1410HRS**

**MK DP-I 02-08-26**

**REV. SUNDAYS ON CYCLE**

**The 84th edition of Sundays on cycle was held at Jawaharlal Nehru Stadium, in New Delhi today.** The event was organised at the Jawaharlal Nehru Stadium in New Delhi, bringing together students, fitness enthusiasts, cyclists, families, in support of the Nasha Mukt Bharat initiative.

**<><>SAMARTH/1337 HRS**

**MK DP-I 02.08.2026**
**DAY IMD WEATHER**

The India Meteorological Department has issued an orange colour warning for very heavy rainfall over Karnataka, Kerala, Mahe, Rajasthan, and Sub Himalayan West Bengal for the day. Heavy rainfall is also expected over Haryana, Chandigarh, Himachal Pradesh, Uttarakhand, Uttar Pradesh, Konkan, Goa and North Eastern states till tomorrow.

The MeT Department predicted that thunderstorm and lightning conditions will continue over Jammu-Kashmir, Andhra Pradesh, Karnataka, Jharkhand, Madhya Pradesh, Odisha, Telangana, Vidarbha and Andaman and Nicobar Islands during the next two days.

A spell of light rainfall is also expected at isolated places in the

national capital tonight.

**<><>SAMARTH/BHANU/1244 HRS**

**MK DP-I 02.08. 2026**

**REV.PM-NASHA MUKT BHARAT**

Prime Minister Narendra Modi today said that as India moves towards becoming a Viksit Bharat, the nation's youth must be physically fit, mentally strong, and full of self-confidence. Speaking on the launch of 'Nasha Mukt Yuva for Viksit Bharat Sankalp Abhiyan' virtually in New Delhi today, Mr Modi said young people should always stay away from drugs and embrace a healthy lifestyle. He added that the launch will mark the beginning of a 100-week nationwide Jan Bhagidari campaign against substance abuse. Mr Modi said that weekly activities will be organised every Sunday across the country to promote awareness and encourage public participation in building a drug-free society.

**Mr Modi said said that drug addiction diverts people from their goals and distances them from achieving their dreams. He said that addiction not only destroys families but also weakens the strength of the nation. Stressing the need to protect the youth from the menace of drugs, he said young people must understand the serious consequences of addiction. Mr Modi reminded that the drugs ultimately ruin careers, disrupt family life, and destroy the future of individuals.**

**BYTE-NARENDRA MODI**

More than one crore youth from 28 thousand locations across the country have participated in the event. The Participants include Governors of States, Chief Ministers of States, MY Bharat and National Service Scheme volunteers, as well as participants from schools, colleges, universities, youth clubs, NGOs, and spiritual organisations.

**SAKLEN/1214HRS**

**SWATI EP-I 02.08.2026**

**GI AND BEYOND SUMMIT**

The Ministry of Textiles will organise the GI and Beyond 2.0 Summit on Wednesday in New Delhi to showcase India's GI-tagged Handloom and Handicraft Products. The summit will also promote products and

strengthen their position in domestic and international markets. Minister of State for Textiles Pabitra Margherita will inaugurate the event. The event will bring together overseas buyers from about 10 countries, exporters and multinational corporations from across the country. A key feature of the summit will be the display of more than 100 GI-registered handloom and handicraft products from across the country. The event will also feature thematic displays showcasing India's diverse weaving traditions and live demonstrations of handloom weaving and handicrafts. <><><>

**AMAN/1527 HRS**

**SWATI EP-II 02.08.2026**

**INDONESIA-FERRY MISHAP**

In Indonesia, five persons lost their lives and 41 are still missing after a ferry carrying 271 passengers and crew caught fire while at sea off Madura Island today. Country's Search and Rescue Agency said, of those on board, 225 have been rescued so far. The agency said, the captain of the ship reported the fire, as the vessel sailed from the country's second-largest city, Surabaya in East Java province, to Makassar in South Sulawesi. A search and rescue operation is underway as teams worked to locate the missing passengers. <><><>

**NET/1610**

**DAY PRESIDENT - ODISHA VISIT:**

President Droupadi Murmu will begin a three-day visit to Odisha tomorrow. During her visit, the President will participate in a series of educational, cultural and official engagements in Cuttack, Bhubaneswar, Brahmapur and Taptapani in Ganjam district. On the first day, the President is scheduled to inaugurate Jagadguru Kripalu University at Cuttack. On Tuesday, she will travel to southern Odisha to offer prayers at the Maa Kandhuni Devi Temple near Taptapani before attending other official programmes. Elaborate security arrangements have been made for the visit. Around 40 platoons of police have been deployed in Bhubaneswar and Cuttack, while traffic regulation, surveillance and other security measures have been intensified to ensure the smooth conduct of the President's engagements.

**SWATI EP-II 02.08.2026**

**WHO EBOLA-OUTBREAK**

The World Health Organization (WHO) has warned that the Ebola outbreak in the Democratic Republic of the Congo remains out of control, with cases rising, geographic spread widening and the risk of cross-border transmission to neighbouring countries increasing. WHO said the outbreak is now the country’s largest ever, with 3,605 confirmed cases and 1,587 deaths reported till Thrusday, a fatality rate of 44 percent. In epidemiological week 30, the outbreak recorded its highest weekly number of reported cases, with 567 cases and 296 deaths. WHO said insecurity, population displacement and mobility are complicating response efforts and heightening the risk of further spread.

**NANDINI/ANI/1614 HRS**

**SWATI EP-1 02.08.2026**

**EVE VP-PINGALI VENKAYYA**

Vice President CP Radhakrishnan and Prime Minister Narendra Modi today paid tributes to freedom fighter Pingali Venkayya, the visionary who designed the Indian National Flag, on his birth anniversary today. In a social media post, Mr Radhakrishnan said Pingali Venkayya was an eminent freedom fighter, a true Gandhian and the architect of India's National Flag. The Vice President added that Pingali Venkayya left an indelible mark on the nation's history. Mr Radhakrishnan noted that as the Tricolour continues to unite every Indian with pride, everyone remember his selfless service and enduring legacy with deep respect.

Prime MinisterModi said, Pingali Venkayya is remembered for his invaluable role in giving the nation the Tricolour. The Prime Minister said that the Tiranga fills every Indian heart with immense pride and inspires citizens to work towards nation building. Mr Modi said that the efforts of the freedom fighter always inspire people to serve the country with dedication and patriotic fervour.

**<><>AMAN/RISHU/1802 HRS**

India's economy is likely to grow around 7 per cent in the first quarter of current fiscal, higher than earlier expectations, supported by stronger economic indicators, improved industrial activity and a recovery in exports. According to an SBI Research Pre-Monetary Policy Committee (MPC) report released yesterday, the growth estimate marks an improvement from the Reserve Bank of India's earlier projections, which were lowered

because of geopolitical uncertainties. The report attributed the improved outlook to a broad-based pickup in high-frequency indicators during the April-June quarter. SBI Research also noted that the global environment remains uncertain amid the West Asia crisis, but India's domestic economy has shown resilience.

**<><><>**

India’s coal production has witnessed a growth of 7.51 percent in July 2026, compared to the same period last year. Overall coal production in the country during July this year has reached 69.75 million tonnes as per Provisional data. Coal dispatch during the last month showed a growth of 17.34 percent year on year in July.